Visit us @ http://epaper.suryaa.com

నేటి దినపత్రిక

# సూర్య


www.suryaa.com

నిజామాబాద్

కామారెడ్డి

మంగళవారం, 17 సెప్టెంబర్ 2024

పేజీలు: 03



## వినాయక నిమజ్జనంలో అపశృతి

### ఇత రాక యువకుడు మృతి

ఎల్లారెడ్డి, సెప్టెంబర్ 16, సూర్య మేజర్ న్యూస్



ఎల్లారెడ్డి మున్సిపల్ పరిధిలోని 11వ వార్డు శివారులోని గల పటేల్ చెరువులో సోమవారం ఉదయం వినాయక నిమజ్జనానికి వెళ్లి ఓ యువకుడు చెరువులో మునిగి గల్లంతయినట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనకు సంబంధించిన వివరాలు ఎస్ఐ బొజ్జ మహేష్ తెలిపారు. 11వ వార్డు ఎస్సీ కాలానికి చెందిన బుజ్జిగారి రాకేష్ (25) వినాయక నిమజ్జనం కార్యక్రమానికి వెళ్లి నిమజ్జనం అనంతరం ఈతకు వెళ్లి ప్రమాదవశాత్తు చెరువులో మునిగి గల్లంతయ్యాడని తెలిపారు. ఇటీవల కురిసిన వర్షానికి చెరువులో నీటిమట్టం పూర్తిస్థాయిలో నిండి ఉండటం వల్ల గల్లంతైన వ్యక్తి మృతదేహం లభించక పోవడంతో గజ ఈతగాల్ల సహాయంతో గంటల తరబడి చెరువు లో గాలింపు చేపట్టగా ఎట్టకేలకు మధ్యాహ్నం మృతదేహం లభించిందని, అనంతరం పోస్టు మార్టం నిమిత్తం ఎల్లారెడ్డి ప్రభుత్వాసుపత్రికి తరలించామన్నారు. ఈ ఘటనకు సంబంధించి మృతుని తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ బొజ్జ మహేష్ తెలిపారు.



## మార్కెట్ కమిటీ డైరెక్టర్ కు ఘన సన్మానం.

నాగిరెడ్డిపేట్, సెప్టెంబర్ 16, సూర్య మేజర్ న్యూస్

నాగిరెడ్డిపేట్ మండలం లోని పెద్ద ఆత్మకూర్ గ్రామానికి చెందిన ఎల్లగారి రవీందర్ రెడ్డి ఎల్లారెడ్డి మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా ఎన్నికైనందున గ్రామ కాంగ్రెస్ నాయకులు రవీందర్ రెడ్డిని సోమవారం శాలువతో, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటి డైరెక్టర్ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ., రైతులకు ఎల్ల వేళలా అందుబాటులో ఉండి ప్రభుత్వం నుండి వచ్చే అన్ని రకాల సదుపాయాలను రైతులకు అందే విధంగా తన వంతు కృషి చేస్తానని తెలిపారు. తనపై నమ్మకం ఉంచి మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా తనకు అవకాశం కల్పించినందుకు ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావుకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చిన్నఆత్మకూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లచ్చిగారి నవీన్, నాయకులు మంగళి సత్యనారాయణ, మహిపాల్, నారాయణరెడ్డి, వసంత్ రెడ్డి, సుభాన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా పాలన దినోత్సవ వేడుకలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి.

### జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

కామారెడ్డి, సూర్య మెజర్ న్యూస్, సెప్టెంబర్ 16

కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆవరణలో జరిగే ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా ఏర్పాట్లను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అధికారులను ఆదేశించారు. సోమవారం కామారెడ్డి కలెక్టర్కార్యాలయలోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా అధికారులతో ప్రజాపాలన దినోత్సవ ఏర్పాట్లపై కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ సమీక్ష నిర్వహించారు. విద్యాశాఖ ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని, విద్యాశాఖ అధికారులకు తెలిపారు. వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఆరోగ్య శిభిరం ఏర్పాటు చేయాలని చెప్పారు. డిఆర్డిఓ ఆధ్వర్యంలో ప్రజాపాలన దినోత్సవ వేడుకలకు మహిళలను హాజరయ్యేందుకు చూడాలని హాజరయ్యే విధంగా చూడాలని సూచించారు. ప్రజాప్రతినిధులు అధికారులు పాత్రికేయులు మహిళలు ప్రజలు కూర్చోవడానికి సరిపడా ఫర్నిచర్ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. సమీక్ష సమావేశంలో



స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, అడిషనల్ ఎస్పీ నరసింహారెడ్డి, సిపిఓ రాజారామ్ డిఆర్డిఓ సురేందర్ జిల్లా వయోవృద్ధుల సంక్షేమ అధికారి బావయ్య ట్రాన్స్కో ఎస్సీ రమేష్ బాబు జిల్లా వైద్యాధికారి చంద్రశేఖర్ రెడ్డి వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఘనంగా గణేష్ శోభాయాత్ర.

- పోలీసుల భారీ బందోబస్తు.
- కన్నుల పండుగగా శోభయాత్ర

కామారెడ్డి, సూర్య మేజర్ న్యూస్, సెప్టెంబర్ 16

కామారెడ్డి జిల్లా కేంద్రంలో గణేష్ నిమజ్జన శోభయాత్ర సోమవారం రాత్రి ఘనంగా ప్రారంభించారు. విద్యుత్ దీపాల అలంకరణతో గణనాథులను వివిధ వాహనాలలో ప్రత్యేకంగా అలంకరించి ఊరేగింపు ప్రారంభించారు. డప్పు వాయిద్యాల మధ్య బ్యాండ్ మేళాల మధ్య యువకులు ఘనంగా గణనాథులను యువత కేరింతల మధ్య గణనాథుల ఊరేగింపు ప్రారంభించారు. పట్టణంలోని స్థానిక స్టేషన్ రోడ్ లో యువజన సంఘం గణపతి కి మొదటి వరుసలో రాగా జిల్లా యంత్రాంగం ప్రజాప్రతినిధులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గణనాథుని శోభాయాత్రను ప్రారంభించారు. స్థానిక ఇందిరా చౌక్ వద్దవిశ్వ హిందూ పరిషత్ ఆధ్వర్యంలో గణనాథులకు ప్రత్యేక స్వాగతం పలుకుతూ గణనాథుల మెమంటోలను అందజేశారు. అనంతరం స్టేషన్ రోడ్ నుండి సుభాష్ రోడ్, జేపీఎన్ రోడ్, పెద్ద బజార్, మీదుగా స్థానిక నిజాం సాగర్ చౌరస్తా నుండి టేక్రియాల్ వరకు చెరువులో నిమజ్జనం చేసేందుకు గంగమ్మ ఒడికి బయలుదేరారు. టేక్ రియల్ చెరువు వద్ద భారీ క్రేన్లతో నిమజ్జనం చేసేందుకు సిద్ధం చేశారు. నిజాంసాగర్ చౌరస్తా నుండి ప్రత్యేక విద్యుత్ లైట్లను ఏర్పాటు చేశారు. కామారెడ్డి పట్టణ ప్రజలకు ఎక్కడ ఎలాంటి విద్యుత్ అంతరాయం కలగకుండా ఎస్ ఈ రమేష్ బాబు ఆధ్వర్యంలోవిద్యుత్ అధికారులుప్రత్యేక ఏర్పాట్లను చేశారు. టేక్ రియల్ చెరువు వద్ద మున్సిపల్ శాఖ రెవెన్యూ శాఖ విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో జిల్లా ఎస్పీ సింధు శర్మ ఆధ్వర్యంలో భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ శోభాయాత్రలో వేలాదిగా భక్తులు శోభాయాత్రను తిలకించారు. ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు భారీ ఎత్తున మొహరించారు. అంతే కాకుండా ఎప్ప



టికప్పుడు సీసీ కెమెరాల ద్వారా పోలీసులుగట్టి నిఘా ను ఏర్పాటు చేశారు. ఎలాంటి ప్రమాదాలు జరగకుండా అగ్ని మాపక శాఖ ఆధ్వర్యంలో అప్రమత్తం చేశారు. జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ ఆశిష్ సర్వ్నన్ ఆధ్వర్యంలో రెవెన్యూ, రెవెన్యూ మున్సిపల్, యంత్రాంగం అప్రమత్తం చేసుకుంటూ సజావుగా సాగేలా కలెక్టర్ పర్యవేక్షణలో స్థానిక అధికారులు ఎటువంటి సమస్యనైనా వెంటనే పరిష్కరించేందుకు కృషి చేస్తున్నారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇంద్ర చౌక్ వద్ద పులిహోర, మంచినీటి ప్యాకెట్లు పంపిణీ చేయడం జరిగింది. అన్ని పార్టీలకు సంబంధించిన నాయకులు ప్రజా ప్రతినిధులు స్థానిక మున్సిపల్ చైర్పర్సన్ గడ్డం హిందూ ప్రియా, కౌన్సిలర్లు,నాయకులు బిజెపి నాయకులు,టిఆర్ఎస్ నాయకులు, విశ్వహిందూ పరిషత్ నాయకులు, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





# సెప్టెంబర్ 17 ను తెలంగాణ విద్రోహదినంగా గుర్తించాలి.

## ♦ పిడిఎస్యు (యస్) డిమాండ్.



**బాన్సువాడ, సెప్టెంబర్ 16, సూర్య మేజర్ న్యూస్**

ప్రగతి శీల ప్రజాస్వామ్యం విద్యార్థి సంఘం స్టూడెంట్ పిడిఎస్యు (యస్) ఆధ్వర్యంలో బాన్స్ వాడ పట్టణ కేంద్రంలో విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పిడిఎస్యు ఉమ్మడి నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు ఎన్. బాల్ రాజ్ మాట్లాడుతూ., సెప్టెంబర్ 17 ను తెలంగాణ విద్రోహదినంగా గుర్తించాలని, భూమి, భుక్తి, విముక్తి కోసం ఏడున్నర దాశబ్దాల క్రితం తెలంగాణ ప్రజలు విజయ భావుట ఎగరావేయడం జరిగింది. అప్పటి నుండి ప్రారంభమైన ఉద్యమం ప్యూడల్ నిజం రాజ్యాన్ని కూల్చి, మెరుగైన సమాజాన్ని నిర్మించాలనే లక్ష్యంతో, సాయుధ పోరాటంను రూపొందించి, భూస్వాముల నుండి 10 లక్షల ఎకరాల భూమిని ప్రజలు ప్రజా సంఘాలు స్వాధీనం చేసుకొని గ్రామభివృద్ధి కమిటీల ద్వారా గ్రామ సదస్సులల్లో పేద ప్రజలకు భూములను పంచడం జరిగింది. కమ్యూనిస్టులు, ప్రజలు కలిసి చేసిన పోరాటాల ద్వారానే నిజం పాలనను అంతమోదించడం జరిగింది. కాబ్బటి అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం లో ఉన్నటువంటి జవహర్ లాల్ నెహ్రూ నిజం నావబులు అర్ధరాత్రి చర్చలు జరుపుకొని కుమ్మక్కై, తెలంగాణ లో ఆనాటి ప్రధాని నెహ్రూ తన సైన్యలను వేల మందిని దింపి వందలది మంది ఉద్యమకారులను పొట్టన పెట్టుకున్నారు. దీనివల్ల ప్రజలు సాగు కోసం సాధించుకున్న భూమి వారి చేతుల్లో లేకుండా పోయాయి. కాబట్టి ఇది ముమ్మాటికీ తెలంగాణ కు విద్రోహ దినం గానే ప్రభుత్వం ప్రకటించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో పిడిఎస్యు (యస్) జిల్లా నాయకులు జి. లింగం, చరణ్, సాయినాథ్, శివకుమార్ లు పాల్గొన్నారు.

# బోధన్ లో గణేష్ శోభయాత్రను ప్రారంభించిన సబ్ కలెక్టర్

**బోధన్, సెప్టెంబర్ 16, సూర్య మేజర్ న్యూస్**



బోధన్ పట్టణంలోని రాకాసిపెట్లో గణేష్ శోభయాత్రను ప్రారంభించిన సబ్ కలెక్టర్. ప్రశాంత వాతావరణంలో గణేష్ నిమజ్జనం జరిగింది. గణేష్ నిమజ్జన శోభాయాత్రను సబ్ కలెక్టర్ చేతుల మీదుగా పూజలు నిర్వహించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. వినాయకునికి ఎంతో భక్తిశ్రద్ధలతో నవరాత్రులు పూజలు నిర్వహించి గణేష్ నిమజ్జన శోభాయాత్ర ను ప్రతి ఒక్కరు భక్తిశ్రద్ధలతో ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు. ప్రతి విగ్రహం నిమజ్జనం వీలైనంత త్వరగా బయలుదేరాలని వాహనాలపై పరిమితికి మించి భక్తులు వెళ్లకూడదని తెలిపారు. ఊరేగింపు సమయంలో కరెంటు తీగలు గమనించి వాహనాన్ని నడపాలని సూచించారు. ఎలాంటి అవంచనీయ సంఘటనలు జరగకుండా భారీగా పోలీసులను బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నిమజ్జన రూట్ లో విద్యుత్ శాఖ మరియు ఆర్ అండ్ బి శాఖ ఇతర శాఖల సమన్వయంతో నిమజ్జనం సాఫీగా సాగేలా చర్యలు చేపట్టామని గణేష్ నిమజ్జనం చేయుటకు భద్రత పరమైన పూర్తి ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ విట్టల్, మున్సిపల్ కమిషన్ వెంకట్ నారాయణ, ఇస్ ఏపీ శ్రీనివాస్, మున్సిపల్ కౌన్సిలర్ రెడ్డి, నాయకులు గంగాధర్ రావు, పట్వారి కాంత్ చారి, బాగా రెడ్డి, సాయి రెడ్డి, సంతోష్ గౌడ్, తోకల రవీందర్ రెడ్డి, సాయిబాబా గౌడ్, సతేందర్ తదితరులు పాల్గొన్నారు.

# అవినీతి అక్రమాలపై పోరాటం చేసేది బిజెపి పార్టీ



**బిక్కనూర్, సెప్టెంబర్ 16. సూర్య మేజర్ న్యూస్**: అవినీతి, అక్రమాలపై ఎప్పటికప్పుడు పోరాటం చేసేది భారతీయ జనతా పార్టీ అని, ఆ పార్టీ మండల అధ్యక్షుడు ఉప్పరి రమేష్ చెప్పారు. మండల కేంద్రంలో గ్రామ అభివృద్ధి కమిటీకి సంబంధించిన 10 గుంటల స్థలం కబ్జా విషయంలో తమ పార్టీ న్యాయవారంగా పోరాటం చేస్తుందని, కాంగ్రెస్,బిఅర్ఎస్ పార్టీలు బిజెపి పార్టీ పై విమర్శలు చేయడం తగదన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్, బిఅర్ఎస్ పార్టీలు అక్రమాలకు పాల్పడ్డారని, కేవలం గ్రామ అభివృద్ధి కమిటీ భూమి కబ్జా విషయంలోనే కాకుండా ఎక్కడ అవినీతి జరిగిన బిజెపి పార్టీ చూస్తూ ఊరుకోదని, ప్రజల డబ్బుతో కొనుగోలు చేసిన గ్రామ అభివృద్ధి కమిటీ 10 గుంటల భూమిని తమ పార్టీ న్యాయపరంగా పోరాటం చేసి కబ్జా నుండి విముక్తి కల్పిస్తుందన్నారు. అవసరంగా బిజెపి పార్టీపై తప్పుడు ఆరోపణలు మానుకోవాలని ఆయన చెప్పారు.

# వినాయక ఉత్సవాలకు ముస్లిం సహకారం

**భీమ్‌గల్, సెప్టెంబర్ 16, సూర్య మేజర్ న్యూస్** : భీమ్‌గల్ కేంద్రంలోని బోదిరే గల్లి లో మున్నూరు కాపు యూత్ ఆధ్వర్యంలో వినాయక ఉత్సవాలు కొనసాగుతున్నాయి. అందులో భాగంగా సోమవారం వినాయకుని వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ అన్నదాన కార్యక్రమానికి తనవంతుగా మహమ్మద్ ఇక్రమ్ 5 వేయిల రూపాయలు ఇచ్చాడు. మతాలకు అతీతంగా అన్ని మతాలు ఒకటే అని చాటినాడు. ఈ కార్యక్రమంలో ఐదవ వార్డ్ కౌన్సిలర్ బోదిరి నర్సయ్య, భీంగల్ పట్టణ యూత్ అధ్యక్షుడు నీలం రవి, సుమన్, నరేష్, గంగాధర్ యూత్ సభ్యులు గల్లి వాసులు పాల్గొన్నారు.

# ఎడపల్లి మండలంలో మిలాద్ ఉన్ నబీ వేడుకలు.

**ఎడపల్లి, సెప్టెంబర్ 16, సూర్య మేజర్ న్యూస్**

ఎడపల్లి మండలం కేంద్రంతో పాటు మంగళ్ పాడ్, కుర్నాపల్లి జాన్కంపేట్, నెహ్రూ నగర్ గ్రామాలలో ముస్లిం సోదరులు మిలాద్ ఉన్ నబి పండుగ సందర్భంగా సోమవారం ఉదయం నుండి ఈద్ గల వద్ద ప్రత్యేక ప్రార్థనలు జరిపి, ఒకరికి ఒకరు పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా ఎడపల్లి ఎస్సై వంశీకృష్ణారెడ్డి పర్యవేక్షణలో బందోబస్తు ఏర్పాటు చేశారు.



# శ్రీ నవదుర్గ గణేష్ మండలి వద్ద అన్నదానం

**బాన్సువాడ, సెప్టెంబర్ 16, సూర్య మేజర్ న్యూస్**



కామారెడ్డి జిల్లా బాన్సువాడ మండలం తాడ్కోల్ గ్రామంలో డబల్ బెడ్ రూమ్ కాలనీలో శ్రీ నవ దుర్గ గణేష్ మండలి మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. భక్తులు ఉదయాన్నే గణనాదునికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. అనంతరం భక్తులు తీర్థప్రసాదాలు స్వీకరించి, అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో న్యూ డబల్ బెడ్ రూమ్ అధ్యక్షుడు కుని సుదర్శన్ గౌడ్, గణేష్ కమిటీ సభ్యులు కిషన్, గణేష్, మహేష్ కుమార్, హనుమాన్లు, రఘు,శ్రీను, రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నిమజ్జనంలో నిబంధనలు పాటించాలి.

## రికార్డింగ్ డాన్సులు, హైడ్రోజల్ బల్బ్స్ నిషేధం.

## ఆర్మూర్ ఏసిపి బస్వ రెడ్డి.

**ఆర్మూర్ ప్రతినిధి, సెప్టెంబర్ 16, సూర్య మేజర్ న్యూస్**

గణేష్ నిమజ్జనాల సందర్భంగా రికార్డింగ్ డాన్సులు హైడ్రోజల్ బల్బ్స్ నిషేధిస్తున్నామని ఆర్మూర్ ఎసిపి బసవ రెడ్డి అన్నారు. నిమజ్జనాన్ని భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని సూచించారు. డీజే సౌండ్ వల్ల ఇబ్బందులు ఎదురవుతాయని అన్నారు. ఆరోగ్య సమస్యలు, హార్ట్ ఎటాక్ వచ్చే అవకాశాలు కూడా ఉంటా యన్నారు. ప్రజలు దీన్ని గమనించి గణేష్ నిమజ్జనం చేయాలని కోరారు. ఆర్మూర్ డివిజన్ పరిధిలోని ఆయా గణేష్ మండలి సభ్యులకు నోటీసులు జారీ చేశామని ధిక్కరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. గణేష్ నిమజ్జనం అనుకున్న సమయానికి పూర్తిచేసే విధంగా పోలీసులకు సహకరించాలని కోరారు. మత సామరస్యానికి దోహదపడే విధంగా అందరూ కలిసి కట్టుగా ఉండాలని సూచించారు. నిమజ్జనానికి అన్ని ఏర్పాట్లు పూర్తి కావడంతో తగిన స్థాయిలో పోలీసు సిబ్బందిని ఏర్పాటు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఎవరు కూడా ఇలాంటి ప్రమాదాలకు గురికాకుండా తగిన రీతిలో నిమజ్జన కార్యక్రమాలు పూర్తి చేసుకోవాలని ఏసిపి కోరారు.




# బాధిత కుటుంబానికి అండగా ఉంటామని కాంగ్రెస్ నాయకులు.

**రాజంపేట, సెప్టెంబర్ 17, సూర్య మేజర్ న్యూస్**

ఇటీవల ప్రమాదవశత్తు రాజంపేట మండలంలోని ఎల్లారెడ్డిపల్లి గ్రామంలోని కరెంట్ షాక్ గురైన వ్యక్తి కుటుంబాన్ని కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఎర్ర ప్రణీత్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించారు. ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు మాశెట్టి శ్రీధర్, బన్సీలాల్, బిసి సెల్ ఉపాధ్యక్షులు బీరయ్య, మండల యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ నరేష్ గౌడ్, గ్రామ అధ్యక్షుడు నరేందర్ గౌడ్, గ్రామ కమిటీ సభ్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.



## నాగిరెడ్డిపేటలో ఘనంగా మిలాద్ ఉన్ నబీ.

నాగిరెడ్డిపేట్, సెప్టెంబర్ 16, సూర్య మేజర్ న్యూస్.





ముహమ్మద్ ప్రవక్త జన్మదినం సందర్భంగా మిలాద్ ఉన్ నబీ ఉత్సవాన్ని మండల కేంద్రంలో ముస్లీం సోదరులు సోమవారం భక్తి శ్రద్దలతో ఘనంగా నిర్వహించారు. ముహమ్మద్ ప్రవక్త జన్మదినాన్ని పురస్కరించుకొని ముస్లిం సోదరులు ఆదివారం రాత్రి మసీదుల్లో జాగరణ చేసి ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. సోమవారం ఉదయం నాగిరెడ్డి పేట, గోపాల్ పేట గ్రామాలకు చెందిన ముస్లిం సోదరులు మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముస్లీం మత పెద్దలు, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## బీర్కూర్ లో అంగరంగ వైభవంగా గణేష్ శోభయాత్ర...

బీర్కూర్, సెప్టెంబర్ 16, సూర్య మేజర్ న్యూస్



వినాయక చవితిని పురస్కరించుకుని తొమ్మిది రోజులపాటు గణనాథునికి విశేష పూజలు అందుకొని సోమవారం రోజు నిమజ్జనానికి గణనాథులని తరలించారు. పల్లె పల్లెలో వాడ వాడాలో వినాయకులని ఊరేగింపుగా తీసుకెళ్లి బాజా భజంత్రీలతో యువత కేరింతలు చేస్తూ చిన్న పెద్ద తేడా లేకుండా ప్రతి ఒక్కరు ఉత్సాహవంతంగా శోభాయాత్రలో పాల్గొని విజయవంతం చేశారు. ఇట్టి గణనాథులను భాజన్ చెరువుకు తరలించి నిమజ్జనం చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు భద్రతని ఏర్పాటు చేశారు.


## ఓవరాల్ ఛాంపియన్ షిప్ కస్తూర్బా విద్యార్థుల కైవసం

భీమ్‌గల్, సెప్టెంబర్ 16, సూర్య మేజర్ న్యూస్ : జిల్లా అథ్లెటిక్స్ సంఘం ఆధ్వర్యంలో స్థానిక రాజరాం స్టేడియంలో నిర్వహించిన సౌత్ జోన్ జూనియర్ అథ్లెటిక్ పోటీల్లో భీమ్‌గల్ కస్తూర్బా పాఠశాల విద్యార్థులు 13 మెడల్స్ సాధించి టోర్నీ ఓవరాల్ ఛాంపియన్ షిప్ కైవసం చేసుకున్నారు. ఇందులో 2- గోల్డ్ 5- సిల్వర్ 6- బ్రాంజ్ మెడల్స్ సాధించారు. సౌందర్య 400 మీటర్ల పరుగు లో గోల్డ్, లాంగ్ జంప్ లో బ్రంజ్, సరస్వతి 1500 మీ పరుగు లో గోల్డ్ , లాంగ్ జంప్ లో బ్రాంజ్, పవిత్ర 100 మీ లో సిల్వర్, సుజాత 1500 మీ లో సిల్వర్, స్పందన అండర్ -18 లో షాట్ పుట్ లో సిల్వర్, శిరీష, సునీత షాట్ ప్యూట్ లో సిల్వర్, బ్రంజీ, సోనియా 400 లో బ్రాంజ్, ఇందు 300 మీటర్ లాంగ్ జంప్ లో బ్రాంజ్ మెడల్, అంజలి సిల్వర్ మెడల్స్ సాధించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి డి స్వామి క్రీడాకారులను , కస్తూర్బా పాఠశాల స్పెషల్ ఆఫీసర్ స్రవంతి ను, వ్యాయామ ఉపాధ్యాయురాలు సువర్ణ ల ను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఇంగ్లీష్ టీచర్ వసంత తదితరులు పాల్గొన్నారు.



## గణేష్ మండపాల వద్ద కుంకుమార్చన.

ఆర్మూర్ ప్రతినిధి, సెప్టెంబర్ 16, సూర్య మేజర్ న్యూస్. ఆర్మూర్ ప్రాంతంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపాల వద్ద కుంకుమార్చన, అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు. అదేవిధంగా మున్సిపల్ పరిధిలోని కొటార్మోర్ 6 వ వార్డులో దేవి యూత్ గణేష్ మండపం వద్ద మహిళలల ఆధ్వర్యంలో వేద పండితుల మధ్యలో కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి కుమార్తె ఆర్ఆర్ ఫౌండేషన్ డైరెక్టర్ పైడి సుచరిత రెడ్డి పాల్గొని గణనాథుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆమె వెంట బిజెపి నాయకులు అంకాపూర్ సురేష్ రెడ్డి, ఆర్మూర్ సంజీవరెడ్డి, గురడి రెడ్డి సంఘం సభ్యుడు ఇట్టెడి మోహన్ రెడ్డి యూత్ సభ్యులు లక్కారం చిట్టి, లోక రాజమణి, సరోజన, శోభ, పద్మ, ఇత్తడి లలిత, ప్రమీల, కవిత, రజిత, జ్యోతి, అశ్విత, హారిక తదితరులు పాల్గొన్నారు ఉన్నారు.



## వినాయక నిమజ్జనం కొరకు చెరువు పరిశీలన.



భీమ్‌గల్, సెప్టెంబర్ 16, సూర్య మేజర్ న్యూస్ : భీమ్‌గల్ పట్టణంలో వినాయక ఉత్సవాల ముగింపు సందర్భంగా విగ్రహాలు నిమజ్జనం చేసే చెరువును సోమవారం మున్సిపల్ కమీషనర్ వై. రామకృష్ణ, చైర్మన్ కన్నె ప్రేమలత సురేందర్, సీఐ పి.నవీన్ కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా నిమజ్జనం చేసే చెరువు వద్ద తీసుకోవాల్సిన జాగ్రత్తలను సిబ్బందికీ వివరించారు. నిమజ్జనం చేసే చెరువు వద్ద మొరం వేయించి చదును చేయించినట్టు వారు తెలిపారు. నిమజ్జనం చేసే రోజు చెరువు ప్రాంతంలో లైట్స్ ఏర్పాటు చేయడంతో పాటు గజ ఈత గాళ్ళను నియమించడం జరుగుతుందన్నారు. భారీ విగ్రహాల కోసం క్రేన్ ఏర్పాటు చేయడం జరుగుతుంది. ఉత్సవాల చివరి రోజు నిమజ్జనం కొరకు వచ్చే నిర్వాహకులు ప్రభుత్వ అధికారుల సూచనలు పాటించాలని కోరారు. ఎలాంటి ప్రమాదాలు వాటిల్లకుండా ఉండేలా మున్సిపల్ చర్యలు తీసుకోవడం జరుగుతుందని చెప్పారు. నిమజ్జనం రోజు ఎవరు కూడ మద్యం సేవించ వద్దని కోరారు. ఉత్సవాలు ప్రశాంతంగా ముగిసేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. వీరి వెంట విద్యుత్ సిబ్బంది మున్సిపల్ సిబ్బంది పల్లికొండ శ్రీధర్, సున్నపు ఓంకార్ ఉన్నారు.

## ఎల్లారెడ్డి లో ఘనంగా మీలాద్- ఉన్- నబీ



ఎల్లారెడ్డి, సెప్టెంబర్ 16, సూర్య మేజర్ న్యూస్ : మొహమ్మద్ ప్రవక్త జన్మదినమైన మిలాద్- ఉన్- నబీ సందర్భంగా ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో పట్టణానికి చెందిన ముస్లిం సోదరులు సోమవారం మిలాద్- ఉన్- నబీ వేడుకలను ఎంతో భక్తి శ్రద్ధలతో శాంతియుతంగా ర్యాలీ ఊరేగింపు చేస్తూ ఘనంగా జరుపుకున్నారు. ఈ సంద ర్భంగా పట్టణ కేంద్రంలోని అన్ని మస్జిద్‌లలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. మస్జిద్‌లలో మహమ్మద్ ప్రవక్త జీవిత చరిత్ర గురించి వివరించారు. ఆయన క్రీస్తు శకం 571 హిజ్రీ లో మక్కా నగరంలో జన్మించారని ఆయన యావత్తు మానవాళికి మానవ జీవితంలో సమస్త రంగాలలో ఆయన చూపిన మార్గదర్శకాలను వివరించారు,మనిషి పుట్టింది మొదలు మరణించే వరకు వివిధ దశల్లో ఎలా నడుచుకోవాలి. ఏది పుణ్యం ఏది పాపం అంటూ సర్వ మానవులు సమానత్వం, ప్రేమ సహనం, న్యాయం, ధర్మం, నీతి, నిజాయితీగా ఉండే విధంగా ఆయన నడిచిన మార్గాన్ని సూచించారు. యావత్తు ప్రపంచంలో ముఖ్యం గా మన దేశంలో శాంతిని నెలకొల్పి ప్రేమ ఆప్యాయతలను పంచుకుంటూ పరమత సహనాన్ని పాటించి అందరూ కలిసిమెలిసి



సోదర భావంతో జీవించేటట్లు బుద్ధిని ప్రసాదించాలని అనంత కరుణామయుడు అపార కృపాశీలుడైన అల్లాతో ప్రార్థించారు. అనంతరం మిలాద్ ఉన్ నబీ శోభాయాత్రను పట్టణ కేంద్రంలోని ఉస్మానియామస్జిద్ నుండి భారీ ర్యాలీగా బస్టాండ్,మీదుగా గాంధీ చౌక్, పెద్ద మస్జిద్ పోలీస్ స్టేషన్ మార్గం ద్వారా శాబ్బాస్ షా వలి దర్గా వద్దకు చేరుకొని అక్క డ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం పట్టణ పురవీధుల గుండా శోభాయాత్రను ఉత్సాహంగా కొనసాగిస్తూ ఉస్మాని యా మస్జిద్ దగ్గర మైనారిటీ ఫంక్షన్ హాల్ కు చేరుకున్నారు ఫంక్షన్ హాల్లో పట్టణ ముస్లిం సోదరుల ఆధ్వర్యంలో భోజన ఏర్పాట్లను చేశారు ర్యాలీ సందర్భంగా పట్టణ కేంద్రంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకాకుండా డి.ఎస్.పి శ్రీనివాసులు ఆధ్వర్యంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ రవీందర్ నాయక్ గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు, మైనార్టీ సోదరుల ర్యాలీ నీ సబ్ ఇన్స్పెక్టర్ బోజ్జా మహేష్ అనుక్షణం పర్యవేక్షించారు.

## భారీ వర్షాలలో పోలీసుల సేవలు అభినందనీయం



బిక్కనూర్, సెప్టెంబర్ 16, సూర్యా మేజర్ న్యూస్ : ఇటీవల భారీ వర్షాలు కురిసినప్పుడు మండలంలోని రామేశ్వర్ పల్లి డబుల్ బెడ్ రూంలో చిక్కుకుని ఆపదలో ఉన్న వారిని తమ ప్రాణాలకు సైతం లెక్కచేయకుండా కాపాడిన సీఐ సంపత్ కుమార్, ఎస్సై సాయికుమార్, పోలీస్ సిబ్బంది సేవలు అభినందనీయమని, మండలంలోని కాచాపూర్ గ్రామ సేవ సమితి ప్రతినిధి మద్రి మహిపాల్ అన్నారు. సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్లో వారిని ఘనంగా సత్కరించారు. అలాగే వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించేలా కృషి చేసిన సేవలు మరువలేని వన్నారు ఈ కార్యక్రమంలో ఎన్ హెచ్ ఆర్ సి జిల్లా అధ్యక్షులు మద్రి మహిపాల్,,జనరల్ సెక్రెటరీ బురిగారి నర్సింలు,, మండల ఉపాధ్యక్షులు మెట్టు సందీప్,కాచాపూర్ గ్రామ బిజెపి అధ్యక్షులు అనిల్ కుమార్, సంతోష్ రెడ్డి, సత్యం, మోహన్ గౌడ్, నవీన్ చారి పాల్గొన్నారు.

## అతిథి అధ్యాపకుల పోస్టులకు నేడే దరఖాస్తుల ఆహ్వానం...

ఎల్లారెడ్డి, సెప్టెంబర్ 16, సూర్య మేజర్ న్యూస్ : ఎల్లారెడ్డి సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాల లో అతిథి ఆధ్యాపకుల పోస్టులకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ నాగేశ్వరరావు సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు ఆయన మాట్లాడుతూ జేల్ ఫిజిక్స్, పిజిటి ఫిజికల్ సైన్స్, పిజిటి ఇంగ్లీష్, టి జి టీ.ఫిజికల్ సైన్స్, టి జి టి , గణితం, పోస్టులను భర్తీ చేయనున్నట్లు వెల్లడించారు ఆసక్తి గలవారు నేడు మంగళా వారం ఉదయం 10 గంటలకు ఒరిజినల్ సర్టిఫికెట్స్ తో హాజరు కావాలని, సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాల ప్రిన్స్ పాల్ నాగేశ్వరరావు తెలిపారు